క్లుప్తంగా

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

మల్యాల: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండలంలోని ఆల్ఫోర్స్ ఎస్ఎస్‌వీ పాఠశాలకు చెందిన 14 మంది క్రీడాకారులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను నరేందర్‌రెడ్డి అభినందించారు. ఆత్మరక్షణ కోసం విద్యార్థులు కరాటే నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కథలాపూర్: మండలంలోని దుంపేట, కథలాపూర్ గ్రామాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు పంపించే సందేశాలకు స్పందించవద్దన్నారు. ఇతరులు ఓటీపీ, ఆధార్ కార్డు నెంబర్ అడిగితే చెప్పవద్దన్నారు. ఈ హెడ్‌కానిస్టేబుల్ నీలానాయక్, కానిస్టేబుళ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న సంజీవ్

మల్లాపూర్ : చిన్నారులు క్యాన్సర్ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంతో పాటు గొర్రెపల్లి, వేంపల్లిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పిల్లల్లో క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించారు. ఏటా నాలుగు లక్షల మంది చిన్నారులు క్యాన్సర్‌బారిన పడుతున్నారన్నారు. పర్యావరణ కాలుష్యం, వాతావరణంలో వచ్చే మార్పులతో వ్యాధికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజనల్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రమేశ్, లయన్స్ క్లబ్ సభ్యులు సతీశ్, ధనుష్, సురేశ్ రెడ్డి, రాంకిషన్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు

కోరుట్ల : పట్టణంలో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి పట్టణశివారులోని పెద్దవాగులో మున్సిపల్ అధికారులు ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. పెద్దవాగులో నిమజ్జనం చేసేందుకు జేసీబీతో వాగు స్థలాన్ని చదును చేశారు. నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

బాసరకు వెళ్లిన విద్యార్థులు



కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం బాసర సరస్వతి దర్శనానికి వెళ్లారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ సౌజన్యంతో విద్యార్థులు వెళ్లేందుకు బస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్, ప్రధానోపాధ్యాయుడు భూపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు మరువలేనివి

పెగడపల్లి: గ్రామాభివృద్ధికి సహకరించిన వివిధ శాఖల సిబ్బంది సేవలు మరువలేనివని సర్పంచ్ మేరుగు శ్రీనివాస్ పేర్కొన్నారు. పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం అంగన్‌వాడీ టీచర్లు, హెలర్లు, వీవోఏలు, ఆశావర్కర్లు, వార్డు సభ్యులను సన్మానించారు. అనంతరం సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డుసభ్యులు, పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

రాయికల్: పట్టణంలోని విశ్వయూత్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదానం శిబిరం నిర్వహించగా సుమారు 25 మంది యువకులు రక్తదానం చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్లు మ్యాకల అనురాధ, మ్యాకల కాంతారావు, అనిల్, శ్రీధర్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్, రాకేశ్, యువజన సంఘజ అధ్యక్షుడు అనుమల్ల చంద్రతేజ, రాజేందర్, రంజిత్, శ్రీకర్, ప్రసాద్, ర వి, నరేశ్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

మూల మలుపులు..

ప్రమాద ఘంటికలు

- ప్రమాదకరంగా బీర్‌పూర్ ఘాట్‌రోడ్డు
- గతంలోనూ పలు ప్రమాదాలు
- రూ. 3.50 కోట్లతో ఘాట్ రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు



సారంగాపూర్, బీర్‌పూర్ మధ్య ప్రమాదకరంగా మూలమలుపు



ప్రమాదకరంగా సారంగాపూర్ వెళ్లే రోడ్డు

సారంగాపూర్: జగిత్యాల నుంచి సారంగాపూర్ మీదుగా బీర్‌పూర్, మంచిర్యాల జిల్లా జన్నారం వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఘాట్ రోడ్డు ప్రమాదకరంగా మారింది. బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల మధ్య ఉన్న ఈ ఘాట్ రోడ్డును ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చేస్తున్నా ఘాట్‌పై ఉన్న ఆరు ప్రధాన మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి మొత్తం ఘాట్‌రోడ్డు పొడవు 3.01 కిలోమీటర్లు ఉంది.

ఘాట్‌రోడ్డుపై నుంచే ప్రయాణం

జిల్లా కేంద్రానికి బీర్‌పూర్, జన్నారం వైపునుంచి వచ్చే చిన్న, అతిభారీ వాహనాలు రోజూ ఘాట్‌రోడ్డుపై నుంచి వెళ్లాల్సి ఉంటుంది. తిరిగి వెళ్లే క్రమంలో బీర్‌పూర్ ఘాట్‌ను దాటి వెళ్లాల్సి ఉంటుంది. బీర్‌పూర్ నుంచి ఘాట్ ఎక్కే సమయంలో 500 మీటర్ల వరకు ఇరువైపులా కనీసం సెఫ్టీ వాల్స్ లేవు

చేయాల్సిన పనులివే.

✦బీర్‌పూర్ వైపు ఘాట్‌రోడ్డు దిగే క్రమంలో రోళ్లవాగు ప్రాజెక్టు నుంచి వచ్చే ప్రధాన కాలువను దాటేందుకు ఏర్పాటు చేసిన వంతెనను ఆధునీకరించాల్సి ఉంది. దీంతో పాటు ఘాట్ నుంచి బీర్‌పూర్ వైపు వెళ్లే రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించాలి.

✦బీర్‌పూర్ నుంచి ఘాట్‌రోడ్డు ఎక్కే సమయంలో మూలమలుపు ప్రమాదకరంగా మారింది. ఏమాత్రం వాహనాలను ఏమరుపాటుగా నడిపినా లోయలో పడే అవకాశం ఉంది. ఇలాంటి సంఘటనలు ఇప్పటివరకు చాలా చోటుచేసుకున్నాయి. ప్రైవేట్ ఆర్టీసీ బస్సు, ఇతర వాహనాలు లోయలో పడి ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు కోకొల్లలు.

✦సారంగాపూర్ నుంచి ఘాట్ ఎక్కే సమయంలో నాలుగైదు మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్ని మూలమలుపుల వద్ద ఐరన్ బారికేడ్లను ఏర్పాటు చేశారు. మండలకేంద్రం నుంచి ఘాట్ ఎక్కుతున్న క్రమంలో వంద మీటర్ల పొడవుతో లోయ వైపు సెఫ్టీ వాల్ నిర్మాణం చేశారు.

✦అడవుల నుంచి వచ్చే వరద కారణంగా ఘాట్ రోడ్డు పలుచోట్ల అరమీటరు వరకు కోతకు గురైంది.

రూ. 3.50 కోట్లతో ప్రతిపాదనలు

ఘాట్‌ను అభివృద్ధి చేసేందుకు ఆర్‌అండ్‌బీ శాఖ రూ.3.50 కోట్లతో ప్రతిపాదనలు పంపింది. నిధులు మంజూరైతే బీర్‌పూర్ నుంచి ఘాట్ ఎక్కే సమయంలో రోడ్డు విస్తరణ చేపట్టి పలు చర్యలు తీసుకోనున్నారు. ఈ నిధులతో ఘాట్‌రోడ్డు ఎత్తు తగ్గించే యోచన లేనట్లు తెలుస్తోంది.

చర్యలు తీసుకోవాలి



బీర్‌పూర్ ఘాట్‌పై ప్రమాదాలకు జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఇందుకు ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించి ఘాట్ ఎత్తును తగ్గించాల్సి ఉంది. దీంతోపాటు ఘాట్ మూలమలుపులు తగ్గించాలి.

– ఆడెపు రమేశ్, తుంగూర్

ప్రతిపాదనలు పంపించాం



ఘాట్ అభివృద్ధికి రూ.3.50 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. ఘాట్‌పై రోడ్డును అభివృద్ధికి నిధులు వినియోగిస్తాం. ఇందులో ఘాట్ రోడ్డు ఎత్తు తగ్గించే ప్రతిపాదన లేదు.

– రాజశేఖర్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

మల్యాల: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. పోతారం గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, యువకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోతారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కంటె అరుణ్‌కుమార్‌ను నియమించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తల, నాయకులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, లక్ష్మణాచారి, సతీశ్‌రెడ్డి, కోరె గంగయ్య, గంగాధర్, చిన్నరాజం, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం



లబ్ధిదారులతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో 70 మంది లబ్ధిదారులకు రూ.71,05,558 విలువైన చెక్కులతోపాటు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలన ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుంటే కాంగ్రెస్, బీజేపీలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, అభివృద్ధిని అడ్డుకునేందుకు యత్నిస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలన్నారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమంతోపాటు గణేశ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ విమల, జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్‌రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సుదర్శన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అశోక్, సర్పంచులు జలజమల్లారెడ్డి, ఎంపీటీసీ నర్సవ్వనారాయణ, క్యాతం పద్మభూపతిరెడ్డి,పాక్స్ చైర్మన్ అయిల్నేని సాగర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివ, జోగినిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

కొండగట్టు(చొప్పదండి): కొండగట్టు దిగువ ప్రాంతానికి చెందిన ముత్యపు మల్లేశం గౌడ్ ఇటవల పిడుగుపాటుతో మృతిచెందగా బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మృతుడి భార్యకు రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ నాయకులు మిట్టపెల్లి సుదర్శన్, ఐల్నేని సాగర్‌రావు, కోల మహేశ్‌గౌడ్, గుర్రం మల్లేశం గౌడ్, పంజాల శివగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కుంకుమపూజలు.. అన్నదానాలు



కోరుట్ల : గణనాథుని వద్ద కుంకుమపూజలు చేస్తు్న మహిళలు



మల్లాపూర్‌లో అన్నదానం చేస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు



కథలాపూర్ : గంభీర్‌పూర్‌లో పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్, నాయకులు



సారంగాపూర్ : పూజల్లో పాల్గొన్న మహిళలు

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా నిత్యపూజలు ఘనంగా సాగుతున్నాయి. ఆదివారం పలు మండపాల్లో కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ప్రముఖ పుణ్యక్షేత్రాలు దుబ్బరాజన్న ఆలయం, శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు సాగుతున్నాయి. పెంబట్లలో ముక్కంటి యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

మండపాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పూజలు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం దరూర్‌లోని వినాయక మండపాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట సర్పంచ్ ప్రభాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శీలం సురేందర్, ఉపసర్పంచ్ మహేశ్ ఉన్నారు.

ఆది శ్రీనివాస్ పూజలు.

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్, దుంపేట, కథలాపూర్ గ్రామాల్లో వినాయకుడి మండపాల వద్ద కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు, నిర్వాహకులు ఉన్నారు.

మల్లాపూర్ : మండలకేంద్రంతో పాటు పలుగ్రామాల్లో గణేశ్ మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. ఎంపీపీ కాటిపెల్లి సరోజన, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. పలు మండపాల్లో కుంకుమ పూజ నిర్వహించారు. పద్మశాలీ పోపా సంఘం రాష్ట్ర నాయకుడు సిరిపురం రవీందర్, ఎంపీటీసీ ఆకుతోట రాజేశ్, నాయకులు క్యాతం జీవన్‌రెడ్డి, పద్మశాలీ సంఘం సభ్యులు రుద్ర లక్ష్మీరాజం, సతీశ్, మహేందర్, రాజం, చిప్ప లక్ష్మణ్, భూమేశ్వర్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్: హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద, మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో అమరేశ్వర స్వామి ఆలయం వద్ద గణణాథుల వద్ద గండ్ర విజయలక్ష్మి- వసంతరావు దంపతులు. గాలిపెల్లి సత్తమ్మ-సత్తయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల : పట్టణంలోని శ్రీ సంకల్ప విఘ్నేశ్వర ఆలయం వద్ద ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద కుంకుమ పూజ, అభిషేకం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మోలుమూరి అలేఖ్య మురళి, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించండి



పెద్ద చెరువు వద్ద తెగిన కల్వర్టు

రాయికల్: ఇటీవల కురిసిన వర్షాలతో రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు వద్దకు వెళ్లే కల్వర్టు పూర్తిగా తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరో నెలరోజుల్లో జరిగే బతుకమ్మ పండగను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. బతుకమ్మలను ఈ కల్వర్టు నుంచి వెళ్లి నిమజ్జనం చేసే అవకాశం ఉంది. కల్వర్టు తెగిపోవడంతో బతుకమ్మలు ఎలా నిమజ్జనం చేయాలని వాపోతున్నారు. నా అధికారులు తెగిపోయిన కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు. మున్సిపల్ చైర్మన్ హన్మండ్లు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ రూ.5 లక్షలు మంజూరు చేశారని, పనులను ప్రారంభిస్తామన్నారు.

ముగ్గుల పోటీలు

ధర్మపురి : గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. ధర్మపురిలోని తోట్లవాడలో చాలేంజర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులున్నారు.

బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం

రాయికల్: ఎన్నికల్లో విజయం సాధించడంలో బూత్‌స్థాయి కార్యకర్తలదే క్రియాశీలక పాత్ర ఉంటుందని పట్టణ బీజేపీ ఇన్‌చార్జి తుకారాం అన్నారు. ఆదివారం రాయికల్‌లో పట్టణశాఖ ఆధ్వర్యంలో బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఎన్నికలకు బూత్ కమిటీలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. బీజేపీ నాయకులు భరత్ చంద్ర, ధర్మపురి, భాగ్యలక్ష్మీ, బొన్న సంజీవ్, చిలివేరి ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, విఠల్, భూమేశ్, శ్రీనివాస్, సతీశ్, సింగాని సతీశ్, నరసయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న చిన్నారి



సీఐకి పర్సు అప్పగిస్తున్న గీతిక

జగిత్యాలక్రైం: ఓ వ్యక్తి పోగొట్టుకున్న పర్సును పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకుంది చిన్నారి. మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన తునికపట్ల గీతిక తన తండ్రితో కలిసి పని నిమిత్తం జగిత్యాలకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో గీతికకు పర్సు దొరకగా, తండ్రి సాయంతో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి, ఇన్‌చార్జి సీఐ వేంకటేశ్వర్లకు అప్పగించింది. చిన్నారిని ఆయన అభినందించి పర్సు పోగొట్టుకున్న గణేశ్‌కు అప్పగించారు. పర్సులో విలువైన కార్డులతోపాటు రూ.2,750 నగదు ఉన్నాయి.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఇబ్రహీంపట్నం : మండలంలో యామపూర్‌లో సోమవారం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పింఛన్‌దారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తారని ఎంపీడీవో ప్రభు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, ఫకీర్‌కొండాపూర్, యామపూర్, వేములకుర్తి, బర్దీపూర్, మూలరాంపూర్ గ్రామాలకు చెందిన ఆసరా పింఛన్ దారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాయికల్: పట్టణంలో గాంధీచౌక్, ఇటిక్యాల బైపాస్‌రోడ్డు, సివిల్ హాస్పిటల్, రామాజీపేట రోడ్లలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ అర్జున్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

చేపపిల్లల పంపిణీలో జాప్యం

మెట్‌పల్లి: చేపపిల్లల పంపిణీలో ప్రభుత్వం జాప్యం చేస్తుండటంతో మత్స్యకారులకు నష్టం జరుగుతోందని గంగపుత్ర సంఘం మండలాధ్యక్షుడు కంతి హరికుమార్ ఆదివారం పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో విత్తన ఉత్పత్తి కేంద్రాలు లేకపోవడంతో ఆంధ్రా నుంచి నాసిరకం చేప పిల్లలు అందిస్తున్నారన్నారు. వీటిని సీజన్ చివరి దశలో పంపిణీ చేస్తుండడంతో మృత్యువాత పడుతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో విత్తన ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసి తగిన సమయంలో చేప పిల్లలను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలకు చెందిన సాదుల రంజిత్ అనే ఇంజినీరింగ్ విద్యార్థికి గ్రామస్తుడు మాన్పురి రాజురావు రూ. 10 వేలు ఆర్థికసాయంగా ఆదివారం అందించారు. రంజిత్ ఇంజినీరింగ్ కళాశాలలో సీటు రాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో రాజురావు రూ. 10 వేలు అందజేశారు. సర్పంచ్ గడీల గంగప్రసాద్ ఉన్నారు.

కల్లూర్‌లో ‘స్వచ్ఛతా హీ సేవా’

కోరుట్ల రూరల్ : మండలంలోని కల్లూర్ గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం పరిసరాలు శుభ్రంచేశారు.గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణను శుభ్రం చేశారు. సర్పంచ్ వనతడుపుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



రాయికల్ : సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు



పెగడపల్లి : సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు

జగిత్యాలటౌన్: అంగన్‌వాడీలను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేల అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో నిరవధిక సమ్మెలో పాల్గొన్నవారికి శ్రావణి సంఘీభావం తెలిపారు. 15రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ మాకు రాజలింగం, ఇందూరి సులోచన, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్: అంగన్‌వాడీ చేపట్టిన సమ్మె ఆదివారం 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలకు రూ.26వేల వేతనం, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పార్వతమ్మ, మిట్టపెల్లి పద్మ, రోజా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయం ఎదుట అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది.తమ డిమాండ్లు పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. అంగన్‌వాడిల సంఘం నాయకురాల్లు జయప్రద, సత్య, వనజాత, మనెమ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్ : అంగన్‌వాడీలు శాంతియుతంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సరికాదని అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు శంకరమ్మ అన్నారు. 14 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. మండల అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

వంతెన పనులు త్వరగా పూర్తిచేయాలి

వెల్గటూర్ : ఎండపల్లి మండలం రాజారాంపల్లి నుంచి పాతగూడూర్ వెళ్లే వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి నక్క విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. గతేడాది కురిసిన భారీ వర్షాలకు రాజారాంపల్లి నుంచి పాతగూడూర్ వెళ్లే లోలెవల్ కాజ్‌వే కొట్టుకుపోవడంతో హై లెవల్ వంతెన నిర్మాణం చేపట్టగా, సంవత్సరం గడిచినా ఇప్పటికీ పనులు పూర్తికావం లేదన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నా మంత్రి కొప్పుల ఈశ్వర్ పట్టించుకోకపోవడం లేదన్నారు. రాజారాంపల్లితో పాటు మారేడుపల్లి వంతెన నిర్మాణ పనులు నాసిరకంగా ఉన్నాయన్నారు. అధికారులు, మంత్రి స్పందించి వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వెల్గటూర్, గొల్లపల్లి మండలాల అధ్యక్షులు బచ్చల స్వామి, కల్లెపల్లి తిరుపతి, నాయకులు ఎనగందుల నరేశ్, శైలేందర్, రాజనర్సయ్య, శ్రీకాంత్, సుమన్, రాజశేఖర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ శోభాయాత్రలో జాగ్రత్తలు తీసుకోవాలి



సీఐ కోటేశ్వర్

పెగడపల్లి : గణేశ్ శోభాయాత్రలో జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. బుధవారం గణనాథులను నిమజ్జనం చేయనున్నారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీలు ముందు జాగ్రత్తలు పాటిస్తేనే మేలని పోలీసులు సూచిస్తున్నారు. ఏటా ఏదో ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గణనాథులను సాధ్యమైనంత తొందరగా నిమజ్జనం చేయాలి

శోభాయాత్ర సమయంలో ట్రాక్టర్లు, లారీలపై ఏర్పాటు చేసిన విగ్రహాలు విద్యుత్ తీగలు తగలకుండా అలంకరణ ఎత్తుగా చేయకుండా జాగ్రత్త పడాలి.

ఏదైన సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

ప్రశాంతంగా జరుపుకోవాలి

సర్కిల్ పరిధిలో జరుగనున్న వినాయక నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మల్యాల సీఐ కోటేశ్వర్ సూచించారు. శాంతి భద్రతల విఘాతం కలుగకుండా పోలీసులకు సహకరించాలన్నారు.

సభ్యత్వ కిట్ల పంపిణీ

రాయికల్: మండలకేంద్రంలో జనసేనా పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కసావేని మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బెక్కం జనార్దన్, రాకేశ్, బాబు గౌడ్, శివకుమార్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.